teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 212 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 3 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## హైదరాబాద్ టూ బెంగళూరు
## కేవలం 2 గంటల్లోనే

హైస్పీడ్ కారిడార్‌తో ప్రయాణాల్లో పెను విప్లవం

.. వివరాలు 5లో




సోషల్ మీడియా పోస్టులపై

# అడ్డగోలు కేసులకు సుప్రీం బ్రేక్

## తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాలే శిరోధార్యం

హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు ముద్ర


రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత



సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేసే విషయంలో తెలంగాణ సర్కార్‌కు అత్యున్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. భావ ప్రకటన స్వేచ్ఛను నొక్కి చెబుతూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.








02

- ఊపిరి పీల్చుకోవడం కష్టమే
- సోమాజిగూడలో ప్రమాదకర స్థాయి
- ఉదయమే తీవ్రత ఎక్కువ.. N95 మాస్క్ తప్పనిసరి

భాగ్యనగరంలో

# పడిపోతున్న గాలి నాణ్యత

300 దాటిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్



నాంపల్లి విషాదం తర్వాత

# మేల్కొన్న యంత్రాంగం

- ఓఆర్ఆర్ పరిధిలో ఫైర్ సేఫ్టీ తనిఖీలు
- రంగంలోకి అగ్నిమాపక శాఖ
- డీజీ ఆదేశాలతో 70 భవన సముదాయాల్లో తనిఖీలు

2



## లోక్‌సభలో డోక్లాం సెగ

రాహుల్ గాంధీ ప్రసంగం వేళ స్పీకర్ మైక్ కట్

సభలో తీవ్ర గందరగోళం

సభను కుదిపేసిన మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం

.. వివరాలు 2లో



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మరో షాక్

రంగంలోకి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

మతం పేరుతో దూషించారని ఫిర్యాదు

కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై నివేదిక సమర్పించాలని పోలీసు బాస్‌కు సూచన

.. వివరాలు 2లో



## బీజేపీ రెబల్స్‌కు "రాంచందర్ రావు స్ట్రాంగ్ వార్నింగ్"

కాంగ్రెస్ సర్కార్‌పై చార్జ్‌షీట్ విడుదల

మున్సిపల్ ఎన్నికల్లో క్రమశిక్షణ తప్పితే కనికరం ఉండదు

సొంత నేతలకు హెచ్చరికలు జారీ


.. వివరాలు 2లో

వెబ్‌సైట్‌లో తేదీ ఫిక్స్..

# క్షేత్రస్థాయిలో సందిగ్ధత

Applications will be accepted from
February 6, 2026

5




## మరి అధికారిక నోటిఫికేషన్ ఏది?

అక్రిడిటేషన్లు, ఎంపానెల్‌మెంట్‌పై వీడని గందరగోళం

నోటిఫికేషన్ రాకముందే వెబ్‌సైట్‌లో తేదీ

సమాచార శాఖ గోప్యత వెనుక మర్మమేమిటి

ప్రభుత్వ ప్రకటన కోసం జర్నలిస్టుల డిమాండ్



బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్

# రేవంత్‌రెడ్డే

- కేసీఆర్‌ను ముడితే తెలంగాణ అస్తిత్వాన్ని ముట్టినట్టే
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ చీఫ్ సజ్జనార్‌పై కేటీఆర్ ఫైర్

.. వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్ సమాధానం చెప్పాల్సిందే

- నేరాలు చేస్తాం.. విచారించొద్దు అంటే కుదరదు
- కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్
- సిట్ విచారణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని రావి నారాయణ రెడ్డి మెమోరియల్ ఆడిటోరియంలో ప్రతిష్టాత్మక 'రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు-2025' ప్రదానోత్సవ

మిగతా 2 లో



## రేవంత్ రెడ్డి మాటల్లో హేట్ స్పీచ్ లైవ్ డెమో

మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

సుదర్శన్ రెడ్డి ప్రసంగం తర్వాత కూడా సీఎం తీరు మారలేదని విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్ పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల

మిగతా 6 లో

# సోషల్ మీడియా పోస్టులపై "అడ్డగోలు కేసులకు సుప్రీంకోర్టు బ్రేక్"



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేసే విషయంలో తెలంగాణ సర్కార్‌కు అత్యున్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. భావ ప్రకటన స్వేచ్ఛను నొక్కి చెబుతూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ, హైకోర్టు మార్గదర్శకాల్లో తప్పేమీ లేదని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త శశిధర్ గౌడ్ (నల్ల బాలు) సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీనిపై శశిధర్ గౌడ్ గతంలో హైకోర్టును ఆశ్రయించగా, విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. కేసు విచారణ సందర్భంగా హైకోర్టు పోలీసు యంత్రాంగానికి పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు కేసులు నమోదు చేయకూడదని చెప్పింది. అదేవిధంగా ప్రతి చిన్న పోస్టుపై ఇష్టం వచ్చినట్లుగా కేసులు పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను గౌరవించాలని అక్షింతలు వేసింది.

### సుప్రీంకోర్టులో పిటిషన్

హైకోర్టు ఇచ్చిన ఈ మార్గదర్శకాలు తమకు ఇబ్బందికరంగా ఉన్నాయని, వీటిని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ సర్కారు ఇటీవలే సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపిస్తూ ఈ మార్గదర్శకాలు పోలీసుల విధులకు ఆటంకంగా మారుతాయని పేర్కొన్నారు. అయితే, ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం హైకోర్టు తీర్పును తాము అభినందిస్తున్నామని పేర్కొంది. ఇలాంటి మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేమీ లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.

# బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డే



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ జరగలేదని ఆదివారం విచారణలో కేసీఆర్ చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించారు.

### బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డే:

ఈ ప్రభుత్వానికి పరిపాలన చేయడం రావడం లేదని మేడారం జాతర ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. నల్లమల సాగర్ తో నీళ్ల దోపిడి జరుగుతుందని ఆరోపించారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి సాయంత్రానికి ఢిల్లీ వెళ్ళారని మండిపడ్డారు. సింగరేణి కుంభకోణం బయట పెట్టాలని సైట్ విజిట్ సర్టిఫికెట్ ఎవరికి ఇచ్చారో వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. సృజన్ రెడ్డి కాల్ డాటా బయట పెడితే అన్ని వాస్తవాలు తెలుస్తాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు రౌడిలను వేసుకొని తిరుగుతున్నాడని కేసు పెట్టిన సీఐ హాబీబుల్లా ఖాన్‌ను అందుకే ట్రాన్సఫర్ చేశారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏ జిల్లా నాయకత్వం అక్కడ పనిచేస్తుందన్నారు. మేము ఎవరిని బ్లాక్ మెయిల్ చేశామో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలన్నారు. బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డేనన్నారు.

### సజ్జనార్ జడ్జి కాదు:

సిటీ సీపీ, ఫోన్ ట్యాపింగ్ కేసు సిట్ చీఫ్ సజ్జనార్ జడ్జి కాదని ఆయన కేవలం పోలీసు అధికారి మాత్రమేనని కేటీఆర్ మండిపడ్డారు. సజ్జనార్ అయినా ఇంకో అధికారి అయిన ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అనుకుంటే కోర్టుకు వెళ్ళాలి కదా అని ప్రశ్నించారు. అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు అంటూ సజ్జనార్ చేసిన ట్వీట్ పై స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు. ట్వీట్, లీక్‌లతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని అత్యుత్సాహం ప్రదర్శించడం అధికారులకు మంచిది కాదని హెచ్చరించారు. కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ అస్తిత్వాన్ని టచ్ చేసినట్లు ఎలా అవుతుందంటూ ఓ ప్రముఖ దినపత్రిక రాసిన కథనానికి కౌంటర్ ఇచ్చారు. అవును తెలంగాణ ఆత్మగౌరవం బరాబర్ కేసీఆర్ సొత్తే. కేసిఆర్‌ను ముడితే తెలంగాణ అస్తిత్వాన్ని ముట్టినట్టే. అస్తిత్వాన్ని ముడితే ఆత్మ గౌరవాన్ని కొట్టినట్టేనన్నారు.

# నాంపల్లి విషాదం తర్వాత మేల్కొన్న యంత్రాంగం



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): నాంపల్లిలో ఇటీవల చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ ఆదేశాల మేరకు ఓఆర్ఆర్ పరిధిలో వివిధ భవన సముదాయాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇప్పటి వరకు 70 చోట్ల తనిఖీలు చేపట్టినట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది. భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అందులో చిక్కుకుపోయిన వారు ప్రాణాలతో భయపడేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి సారించారు. సెల్లార్లను పార్కింగ్ కోసం కాకుండా గోదాములుగా వినియోగించడం, సెల్లార్లలో వాచ్‌మన్/సిబ్బంది కుటుంబాలను నివసింపచేయడం, మెట్లదాదురు, ర్యాంపులు అడ్డుకోవడం వంటి ఫైర్ సేఫ్టీ లోపాలను గుర్తిం యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. గత నెల 28న నుంచే తనిఖీలు మొదలవగా ఇవి ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

### నిబంధనలు పాటిస్తున్నారా లేదా?

ఈ సందర్భంగా యజమానులు, కిరాయిదారులు, ఉద్యోగులకు అగ్ని భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ డైరెక్టర్ జనరల్ అందరినీ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఆయా భవన సముదాయాల యజమానులు పాటిస్తున్న ఫైర్ సేఫ్టీ నిబంధనలపై దృష్టి పెట్టారు. ఫైర్ సేఫ్టీ కోడ్లకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా? అగ్నిమాపక వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, స్ప్రింక్లర్ వ్యవస్థలు సక్రమంగా ఉన్నాయా? వంటి అంశాలను నిర్ధారించుకుంటున్నట్లు పేర్కొన్నారు.

### ఇప్పటి వరకు చేసిన తనిఖీలు:

- ఇన్‌స్టిట్యూషనల్: 03
- ఆసుపత్రులు: 02
- మిక్స్డ్ ఆక్యుపెన్సీ: 03
- కమర్షియల్: 26
- మెర్కెంటైల్: 27
- అసెంబ్లీ: 03
- బిజినెస్: 02
- రెసిడెన్షియల్: 01
- ఇండస్ట్రీ: 01
- మల్టీప్లెక్స్: 01
- మాల్: 01

కాగా, నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలో ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదం తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో భవనంలో చిక్కుకున్న ఆరుగురిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రణీత్ (8), అఖిల్ (11), బేబీ (45), ఇంతియాజ్ (28), హబీబ్ (32) మృతి చెందారు. నిర్విరామంగా 22 గంటలకు పైగా సాగించిన రెస్క్యూ ఆపరేషన్‌లో ప్రమాదం జరిగిన మరుసటి రోజు ఉదయం ఈ ఐదుగురి మృతదేహాలను అధికారులు గుర్తించారు. ప్రమాద సమయంలో బిల్డింగ్‌లో మొత్తం ఆరుగురు ఉండగా ఐదుగురు ప్రాణాలో కోల్పోవడం విషాదం నింపింది.

# ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్ "సమాధానం చెప్పాల్సిందే"

మొదటి పేజీ తరువాయి



కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేసీఆర్ మీద ఉంది. ఈ కేసులో ఆయనను విచారించడానికి సిట్ అధికారులు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతిపితకే నోటీసులు ఇస్తారా? అంటున్నారు. పదేళ్లు తెలంగాణ ప్రజలను విస్మరించన వాళ్లు, ఉద్యమకారులను చిత్రహింసలకు గురిచేసిన వారు జాతిపితలు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలంగాణ జాతిపిత అయితే దేనికి ఆదర్శం అని అడిగారు. ప్రొఫెసర్ కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇబ్బందిపడని ఉద్యమకారుడు లేడని గుర్తుచేశారు. అరెస్టులు చేసి వేధించారని అన్నారు. ఇళ్ల తలుపులు బద్దలు కొట్టి బెడ్ రూమ్‌ల నుంచి ఈడ్చుకెళ్లిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు అవేమీ కనిపించడం లేదని చెప్పారు. చేసిన తప్పులకే నోటీసులు ఇచ్చారు. ఎక్కడ ఉంటే అక్కడికే వచ్చి విచారణ చేయాలనడం కరెక్ట్ కాదు. నేరాలు చేస్తాం విచారించొద్దు అంటే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డి అడిగారు. అక్రమాలకు పాల్పడిన ఎవరైనా విచారణను ఎదుర్కోవాల్సిందే అని అన్నారు. వచ్చిన తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబ సభ్యులే పంచుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు.

# భాగ్యనగరంలో "పడిపోతున్న గాలి నాణ్యత"



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): నిన్న మొన్నటి వరకు దేశ రాజధాని ఢిల్లీని అతలాకుతలం చేసిన వాయు కాలుష్యం ప్రస్తుతం ఇతర నగరాల పై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా తెలంగాణ రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. సోమవారం తెల్లవారుజామున సోమాజిగూడలోని టీచర్స్ కాలనీ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 318గా నమోదైంది. సాధారణంగా డబుల్ డిజిట్‌లో ఉండాల్సిన కాలుష్య స్థాయిలు, చలికాలం ప్రభావంతో దట్టమైన పొగమంచు, వాహనాల ఉద్గారాలు తోడవ్వడంతో 'అత్యంత ప్రమాదకర' స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా తెల్లవారుజామున 6 నుండి 7 గంటల సమయంలో కాలుష్య తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో నగర ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో వేగంగా పెరుగుతున్న వాయు కాలుష్యం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ ఇబ్బందులు, సైనసైటిస్, ఆస్తమా ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చీ95 మాస్కులు ధరించాలని హెచ్చరిస్తున్నారు.

# లోక్‌సభలో డోక్లాం సెగ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): లోక్‌సభలో గందరగోళం నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా రాహుల్‌గాంధీ ప్రసంగిస్తున్నారు. ఈ సందర్భంగా డోక్లాం ఇష్యూను రాహుల్‌గాంధీ లేవనెత్తారు. అందుకు స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. సబ్జెక్ట్ మాట్లాడాలంటూ స్పీకర్ మైక్ కట్ చేశారు. మైక్ కట్ చేయడంపై కాంగ్రెస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ ప్రసంగాన్ని కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా తప్పుపట్టారు. సభలో ప్రధాని మోడీ కూడా కూర్చున్నారు. మాజీ ఆర్మీ చీఫ్ నరవణే రాసిన పుస్తకంలోని ఒక వాక్యాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దీనికి రాజ్‌నాథ్‌సింగ్ కలుగ జేసుకుని ఆ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని చెప్పారు. అయితే ఆ పుస్తకం పబ్లిష్ కాకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆ పుస్తకం ఎక్కడుందో చూపించాలని స్పీకర్ అడిగారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార-ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మరో షాక్



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మరో షాక్ తగిలింది. ఇటీవల కరీంనగర్ జిల్లా వీణవంకలో పోలీసులపై ఆయన చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు అందింది. పోలీస్ అధికారిని ఆయన మతం పేరుతొ దూషించారని టీంరీస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి సోమవారం మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కమిషన్ సభ్యులు శివాడి ప్రవీణ పరిశీలించి ఈ విషయంలో నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరారు. ఈ నెల 20వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని కోరారు.

# బీజేపీ రెబల్స్‌కు "రాంచందర్ రావు స్ట్రాంగ్ వార్నింగ్"

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల వేళ సొంత నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా పార్టీ నిబంధనలు అతిక్రమించి రెబల్స్‌గా బరిలోకి దిగితే కనికరం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. నామినేషన్లు వేసిన ఇతర అభ్యర్థులు ఉపసంహరించుకోవాలని సూచించారు. పార్టీ బీఫామ్‌లు ఇచ్చిన అభ్యర్థులకు అందరూ సహకరించాల్సిందే అని తేల్చి చెప్పారు.

### ఒక్క పైసా కూడా ఇవ్వలేదు

అంతకుముందు ప్రభుత్వంపై రాంచందర్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ది అరాచక, అవినీతి పాలన అంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు.

### అధ్వానంగా రహదారులు

7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తుచేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.

## బిఆర్ఎస్‌లో చేరికల జోరు



పరకాల, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది. సోమవారం పరకాల మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టాటా మాజిక్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ బొచ్చు వరప్రసాద్, బూత్ ఇంచార్జ్ బొచ్చు సుభాష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిపెల్లి వాసుదేవ రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీనే సరైన వేదిక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం పరకాల పట్టణంలోని 9వ వార్డు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా పరకాలలో ప్రసిద్ధిగాంచిన కుంకుమేశ్వర స్వామి ఆలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల్లో విజయానికి శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు కోరుకున్నారు. అనంతరం ప్రచార రథానికి వాహన పూజ నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా చల్లా ధర్మారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణానికి జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించారు. పరకాల ప్రజలే తన బలం, తన రాజకీయ జీవితానికి మూలమని పేర్కొన్న చల్లా ధర్మారెడ్డి, ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు స్థాయి కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహణ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓలు ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు. ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృధి చేస్తున్నాం
### నాకు బలాన్ని ఇవ్వండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
### డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం



హుస్నాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో హుస్నాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని 20 స్థానాలు గెలిపించి తనకు మరింత బలాన్ని ఇవ్వాలని హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ లో మున్సిపల్ ఎన్నికలకు 1,2,3,12,13,14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్థానిక ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో గడపగడపకి వెళ్తూ మహిళలు, చిన్నారులను, వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఫిబ్రవరి 11 వ తేదీన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఒకటవ వార్డులో అనూష సాగర్ ,రెండవ వార్డులో లత కృష్ణ స్వామి ,మూడవ వార్డులో కొండ రజిత, 12 వార్డులో కేశినేని రమేష్ ,13 వార్డులో పచ్చిమట్ల శ్రీకాంత్, 14 వ వార్డులో దండి లక్ష్మీ లకు మద్దతుగా ప్రచారం నిర్వహించి వారిని ఓటర్లకు పరిచయం చేస్తూ స్థానికంగా ఉండే నేతలు నిరంతరం మీ సమస్యలలో మీకు అండగా ఉంటారని, మీ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని, హుస్నాబాద్ పట్టణంలో ఈ ఒక్క సంవత్సరమే 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ,సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు, మహిళలకు వడ్డీలేని రుణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 20 స్థానాలు ఇచ్చి తనకి మరింత ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందనీ, హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కళాశాల,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడానికి ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తున్నామన్నారు. మహిళలకు స్వీయ ఉపాధి పెంచుకోవడానికి సెట్విన్ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు దగ్గర ఫిషరీస్ మార్కెట్,కోల్డ్ స్టోరేజ్ నిర్ణయిస్తామని ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. ప్రభుత్వం మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా బలన్నివ్వాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి అమలు గురించి కలెక్టర్ ఆరా



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, అధ్యక్షతన గంగారం బ్లాక్ (ఆకాంక్షిత మండలం) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి.కిరణ్ రెడ్డి, ఐఆర్ఎస్ హాజరై మాట్లాడుతూ హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు, అభివృద్ధి అమలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే కార్యక్రమాలు మండల పరిధిలోనీ (12) గ్రామ పంచాయతీల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (2) ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (5), హెల్త్ సబ్ సెంటర్స్ (3), స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలు (25), సామ్ కేంద్రాలు (7), మ్యామ్ కేంద్రాలు (31)ల ద్వారా ప్రజలకు, చిన్నపిల్లలకు గర్భిణీలకు బాలింతలకు మెరుగైన వైద్యం, సేవలు, పౌష్టిక ఆహారం, అందించాలని నిత్యం ఆరోగ్య శిబిరాలు మాతా శిశు సంరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సేవలు కొనసాగించాలని సూచించారు. మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ స్కూల్స్ (18), జడ్.పి.హెచ్.ఎస్ (1), కేజీ బీవీ (1), ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్స్ (3) తదితర విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు పక్క మెనో ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, ప్రభుత్వం నుండి కల్పించే అన్ని సౌకర్యాలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క మానసిక, ఆరోగ్య, స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు యూనిక్ ఐడి రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖ రైతులకు సంబంధించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్థితిగతులను బట్టి ఏ పంటలు వేస్తే రైతులు అధిక దిగుబడి లాభాలలో ఉంటారని తెలుసుకొని అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, మినిట్స్, తదితర వాణిజ్య పంటలపై దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని మౌలిక వసతులు సంపూర్ణ అభియాన్ 2.0, కార్యక్రమాలు అన్ని గ్రామాలకు టెలికాం సేవలు, రోడ్ల వసతులు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు తీసుకుంటున్న కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు. సమావేశం అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి గంగారం మండల క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పిసిఓ పురుషోత్తం, అన్ని జిల్లా విభాగాల అధికారులు, ఆస్పిషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర





భూపాలపల్లి, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4, 23, 24, 7, 14, 11 వార్డులలో కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వార్డులలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. తన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేపు 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కాలనీ పెద్దలు, పార్టీ నాయకుల అభిప్రాయం మేరకు వారికే పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుంది కాబట్టి వారిని గెలిపించే పూర్తిగా బాధ్యత తీసుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. 11వ వార్డు వేశాలపల్లి వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడారి లక్ష్మణ్ ఈ రోజు రమణా రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# వంద రోజులు పని కల్పించాల్సిందే

## ప్రాధాన్యత పనులకు అవకాశం
## నిర్దేశిత లక్ష్యాలని సాధించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగాం జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతి పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీడీ హోసింగ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, ఏ పి ఓ లతో సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు. ఉపాధి పనుల కల్పనలో భాగంగా ఎక్కువ అవసరం గల పనులను గుర్తించి వాటి పైన దృష్టి సారించాలన్నారు. మండల స్థాయి లో ఎంపీడీఓలు టిఏ క్లస్టర్ లా వారీగా మీటింగ్ పెట్టుకొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్స్ భాగస్వామ్యం చేయాలన్నారు. రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువులు, కుంటలలో పూడికతీత, కందకాలు తవ్వడం వంటి పనులను ఉపాధి హామీ పథకంలో చేర్చి ప్రతి గ్రామానికి 75 మందికి తగ్గకుండ కూలీలతో పనిచేయించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ల్లో టాయిలెట్స్ నిర్మాణాలు కావాలని, కమ్యూనిటీ సోక్ పిట్స్,

### కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ

లక్ష్యాలను సాధించాలన్నారు. మన జిల్లా మన నీరు 2.0 లో భాగంగా తక్కువ ఖర్చు తో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి.. వాటిని జీజీదీ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వచ్చే వేసవి కి తాగు నీటి ఎద్దడి రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరత ఇంట్రా, గ్రిడ్ ఈ ఈ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో DRDA పీడీ వసంత, అదనపు డి ఆర్ డి ఏ లు నూరుద్దీన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాభిప్రాయం దిశగా మాజీ ఎమ్మెల్యే గండ్ర కార్యాచరణ



భూపాలపల్లి, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రతి వార్డులో ఎక్కువ మంది పోటీ పడుతున్న నేపథ్యంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులను ఏకాభిప్రాయం చేస్తూ, పార్టీ ఎవరికీ టికెట్ ఖరారు చేస్తారో వారిని అధిక మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కార్యాచరణ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఆశావాహులతో, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమై పార్టీ శ్రేయస్సే ముఖ్యమని, వ్యక్తిగత అభిప్రాయాలకన్నా బిఆర్ఎస్ విజయం లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. టికెట్ రాని వారు కూడా నిరాశ చెందకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలో భూపాలపల్లిలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని గండ్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఆశావాహులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జరుపుల చందూలాల్‌కు డాక్టరేట్



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ పరిశోధక విద్యార్థి జరుపుల చందూలాల్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జరుపుల చందూలాల్ కల్చరల్ కాంఫ్లికట్ ఇన్ ది సెలెక్ట్ నావెల్స్ అఫ్ భారతి ముఖర్జీ అండ్ కిరణ్ దేశాయ్ అనే అంశం పై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ బి. దీపా జ్యోతి పర్యవేక్షణలో చేసారు. వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, రేబల్లె గ్రామానికి చెందినా డాక్టర్ జరుపుల చందూలాల్ ప్రస్తుతం, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ లో ఒప్పంద అధ్యాపకులుగా ఆంగ్ల విభాగంలో పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జరుపుల చందూలాల్ ను అబినందించారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

## పకడ్బందీగా నిర్వహణ
## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 974 మంది విద్యార్థులకు గాను 948 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది హాజరై 83 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 703 మందికి గాను 685 మంది హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,362 మందికి గాను 1,296 మంది హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 83 మంది గైహాజరయ్యారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు జిల్లాలోని మణుగూరు, ఎడులబయ్యారం, భద్రాచలం ప్రాంతాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన రోజుల్లో కూడా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇదే విధంగా శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
## సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్



జనగాం జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని




వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్ఓకు అందజేయాలని అధికారులను సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు -- అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు. అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గండ్ర జ్యోతి





భూపాలపల్లి, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరి రామయ్య పల్లి, గండ్రపల్లి, మంజూరునగర్ లో ప్రతి ఇంటికి వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గండ్ర శోభా హరీష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అమ్మ రాజీనామా

## సమాజ అంతరాత్మను కదిలించాలి

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్యపై ఈటల ఎమోషనల్ ట్వీట్



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఇటీవల చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన తల్లి, ఇంటర్ చదువుతున్న పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకోవడంపై రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను కలిచివేసింది. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చానీయంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. సోమవారం ఎక్స్ వేదికగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. 'కన్నతల్లి, కడుపున పుట్టిన బిడ్డల మరణం వర్ణించలేనంత మానసిక వేదనను కలిగించింది. ఈ 'అమ్మ రాజీనామా' సంఘటన సమాజం అంతరాత్మను కదిలించాలి, లేదంటే మన సామూహిక జీవన విధానానికే అర్థం లేకుండా పోతుంది' అని పేర్కొన్నారు.

### జీవితాన్ని ప్రేమించండి.. నిరాశను ద్వేషించండి

జీవితాన్ని ప్రేమించండి నిరాశను ద్వేషించండి అని ఈటల ప్రజలకు సూచించారు. మరణం దేనికీ పరిష్కారం కాదని, అది కేవలం ఒక తీరని శూన్యం మాత్రమేనని అన్నారు. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, 'ఆత్మనిర్భరత'తో పోరాడదాం చుట్టూ ఉన్న పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకుందామని కోరారు. బ్రతుకు విలువ తెలుసుకుందాం ఆఖరి వరకు జీవిద్దాం అని పిలుపునిచ్చారు. కాగా, బోడుప్పల్ నివసించే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన విజయశాంతి రెడ్డి (38) కుమార్తె చైతన్య రెడ్డి(18) కుమారుడు విశాల్ రెడ్డి(17) శనివారం తెల్లవారు జామున చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల ఒకరినొకరు హత్తుకుని వేగంగా వస్తున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు. విజయశాంతి రెడ్డి భర్త సురేందర్ రెడ్డి దుబాయిలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే, పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకోవడం వెనుక గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.

# రేవంత్ రెడ్డి మాటల్లో హేట్ స్పీచ్ లైవ్ డెమో

మొదటి పేజీ తరువాయి

ద్వారానే బయటపెట్టుకున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని సోమవారం ఎక్స్ వేదికగా తెలిపారు. కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని అన్నారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదని హరీశ్ రావు అన్నారు. కనీస సంస్కారం రాలేదు, చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ద్వేష రాజకీయాలకు, నరం లేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతిపితనే రేవంత్ రెడ్డి.. అని కౌంటర్ ఇచ్చారు.

### లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి

నాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది? అని నిలదీశారు. ఉద్యమకారులపైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి? అని విమర్శించారు. నువ్వు హార్వర్డ్ వెళ్ళినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టం అవుతోందని హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.

# రైతులకు ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ



యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశు పోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తికి అధికారులు చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా , ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- ఎస్ ఐ ఆర్ ) సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేయడంలో అనుసరించాల్సిన వివిధ అంశాలను గురించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తూ క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ సర్వే జరుగుతున్న తీరును అధికారులు, తహసిల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఒకటైన వరంగల్ పశ్చిమలో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాల పరిధిలో బి ఎల్ వో లు త్వరగా మ్యాపింగ్ పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ సర్వే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. సర్వే పురోగతి



సాధించే విధంగా ఆర్డిఓ రాథోడ్ రమేష్, తహసిల్దార్ రవీందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని, మ్యాపింగ్ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నేరుగా బిఎల్ఓ లతో మాట్లాడడానికి, ఓటర్లు తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ నూతనంగా బుక్ ఎ కాల్ విత్ బిఎల్వో అనే నా మాడ్యూలను ప్రవేశపెట్టింది. 1950 టోల్ ఫ్రీ నెంబర్ లేదా వఎఙఅవ్.వఎఙ.స్త్రశీజ. అఅ లేదా జుజ×చీజు ్చూ్రా ను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, పాల్గొన్నారు.

# హైదరాబాద్ టూ బెంగళూరు





## "కేవలం 2 గంటల్లోనే"

## హైస్పీడ్ కారిడార్‌తో ప్రయాణాల్లో పెను విప్లవం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ మూడు హైస్పీడ్ కారిడార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. తాజాగా ఈ కారిడార్లపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. ఇక నుంచి హైదరాబాద్, బెంగళూరు మధ్య ప్రయాణాలు సులభంగా ఉ ంటాయని అన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చని చెప్పారు.

హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని తెలిపారు. హైస్పీడ్ కారిడార్ పూర్తయ్యాక హైదరాబాద్ నుంచి చెన్నైకి 2.55 గంటల్లో చేరుకోవచ్చని అన్నారు. దీని వల్ల తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్, టూరిజం రంగాలు కూడా హైస్పీడ్‌లో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు తెలంగాణ, ఏపీకి గేమ్ చేంజర్ మారుతాయని వెల్లడించారు. బడ్జెట్‌లో తెలంగాణ రైల్వే రంగానికి రూ.5,454 కోట్లు కేటాయించినట్టు గుర్తుచేశారు.

# వెబ్‌సైట్‌లో తేదీ ఫిక్స్.. క్షేత్రస్థాయిలో సందిగ్ధత

- మరి అధికారిక నోటిఫికేషన్ ఏది?
- అక్రిడిటేషన్లు, ఎంపానెల్‌మెంట్‌పై వీడని గందరగోళం
- నోటిఫికేషన్ రాకముందే వెబ్‌సైట్‌లో తేదీ
- సమాచార శాఖ గోప్యత వెనుక మర్మమేమిటి
- ప్రభుత్వ ప్రకటన కోసం జర్నలిస్టుల డిమాండ్



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నూతన వెబ్‌సైట్‌ను సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. సాంకేతిక హంగులతో వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చినప్పటికీ, అందులో పొందుపరిచిన కొన్ని వివరాలు ఇప్పుడు మీడియా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

### ఫిబ్రవరి 6 నుండి దరఖాస్తులా..?

### అధికారిక స్పష్టత కరవు

నూతనంగా ప్రారంభించిన వెబ్‌సైట్‌లో "ఫిబ్రవరి 6 నుండి అక్రిడిటేషన్ దరఖాస్తుల స్వీకరణ" అని సమాచారాన్ని పొందుపరిచారు. అయితే, దీనిపై ప్రభుత్వం నుండి కానీ, ఐ అండ్ పిఆర్ శాఖ ఉన్నతాధికారుల నుండి కానీ ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం గమనార్హం. వెబ్‌సైట్‌లో తేదీని ప్రకటించి, బహిరంగంగా నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం వెనుక కారణాలేమిటని జర్నలిస్టు లోకం ప్రశ్నిస్తోంది. మరోవైపు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉండటమే ఈ జాప్యానికి కారణమా? లేక సాంకేతిక కారణాల వల్ల అధికారిక నోటిఫికేషన్ నిలిచిపోయిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఎంపానెల్‌మెంట్ కోసం పత్రికల ఎదురుచూపులు

కేవలం అక్రిడిటేషన్లే కాకుండా, కొత్త పత్రికల ఎంపానెల్‌మెంట్ ప్రక్రియ కూడా గందరగోళంలో పడింది. గతంలోనే అనేక పత్రికల యాజమాన్యాలు ఎంపానెల్‌మెంట్ కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, నేటికీ ప్రభుత్వం నుండి పూర్తిస్థాయి సమాధానం రాలేదు.

ప్రభుత్వ ప్రకటనలు రావాలంటే ఎంపానెల్‌మెంట్ తప్పనిసరి.


నెలల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంతో చిన్న మరియు మధ్యతరహా పత్రికల ఎడిటర్లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

అక్రిడిటేషన్ల ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో, తమ పత్రికల గుర్తింపు పరిస్థితి ఏమిటో తెలియక ఎడిటర్లు ఆందోళన చెందుతున్నారు.

### ప్రభుత్వాన్ని కోరుతున్న జర్నలిస్ట్ సంఘాలు

వెబ్‌సైట్‌లోని సమాచారం కేవలం ట్రయల్ రన్ లో భాగంగా ఇచ్చారా? లేక నిజంగానే ఫిబ్రవరి 6 నుండి దరఖాస్తులు స్వీకరిస్తారా? అనే అంశంపై ప్రభుత్వం తక్షణమే ఒక అధికారిక ప్రకటన విడుదల చేయాలని ఎడిటర్లు మరియు జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అస్పష్టతను తొలగించి, పారదర్శకంగా అక్రిడిటేషన్లు మరియు ఎంపానెల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.




# తాడిచర్ల-1 బొగ్గు గనులు తెలంగాణకే

## రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టత

## గనుల కేటాయింపు ప్రక్రియ మారిందని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తాడిచర్ల -1 బొగ్గు గనుల కేటాయింపుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఈ గనులను తెలంగాణకు కేటాయించామని సోమవారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. 2015లో తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించామని తెలిపారు. సోమవారం రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ అడిగి ప్రశ్నకు బదులిచ్చిన కిషన్ రెడ్డి 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం తర్వాత 2020 జూన్ నుంచి గనుల కేటాయింపుల ప్రక్రియ మారిందని తెలిపారు. వ్యాపారానికి వాడే గనులను వేలంలో కేటాయించాలని కమిటీ సూచించిందని, ప్రత్యేక, తప్పని పరిస్థితుల్లోనే బొగ్గు శాఖ నేరుగా కేటాయించాలని కమిటీ తెలిపిందన్నారు. తాడిచర్ల-2 గనులు ఇంకా ఎవరికీ కేటాయించలేదని స్పష్టం చేశారు.

### తాడిచర్లపై ఆరోపణలు:

కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తాడిచర్ల కోల్ బ్లాక్ ను జెన్కోకు కేటాయించాం. దీని మైనింగ్ చేసేందుకు సింగరేణి ముందుకొస్తే వారితో 'మేం పనిచేయలేమని బీఆర్ఎస్ ప్రభుత్వం లేఖ రాయించుకుని' ప్రైవేటు కంపెనీకి 25 ఏళ్ల టెండర్ కట్టబెట్టిన మాట వాస్తవం కాదా? అని ఇటీవల కిషన్ రెడ్డి విమర్శించారు. ఇవాళ సుమారు రూ.47వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి పడింది. దేశంలో ఏ కోల్ మైనింగ్ కంపెనీకి కూడా ఈ స్థాయిలో ఇబ్బందుల్లేవని వ్యాఖ్యానిచారు. ఇదిలా ఉంటే తాడిచెర్ల గనులను ఏఎంఆర్ కంపెనీకి గుట్టు చప్పుడు కాకుండా 30 ఏళ్ల కాలం పాటు అప్పజెప్పారని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యుల భాగస్వామ్యం ఉందనే ఆరోపణలు గత ప్రభుత్వ హాయంలో వినిపించాయి. ఈ గనుల ప్రైవేటీకరణను రద్దు చేసి సింగరేణికి కేటాయించాలని నాడు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఏఎంఆర్ కంపెనీకి తాడిచర్ల బొగ్గుగనుల కేటాయింపులపై విచారణ జరిపించాలని నాడు పొన్నం ప్రభాకర్ లాంటి నేతలు డిమాండ్ చేశారు. ఈవివాదంపై తాజాగా కేంద్రం స్పందిస్తూ తాడిచర్ల-1 బొగ్గు గనులను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు క్లారిటీ ఇచ్చింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ "విచారణకు సహకరించాల్సిందే"

## పిలిస్తే నేను కూడా వెళ్తా

## చట్టానికి ఎవరూ అతీతులు కారు

## సిట్ విచారణను కేటీఆర్ తప్పుబట్టడం సరికాదు

## కేటీఆర్ తీరుపై కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరికాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. చట్టాలను అందరూ గౌరవించాలని, విచారణకు సహకరించాలని ఆమె సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండేళ్లు గడిచినా సిట్ విచారణ ఇంకా ముగింపుకు రాలేదని తెలిపారు. విచారణ త్వరగా పూర్తై దోషులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే తాను తప్పకుండా హాజరై సహకరిస్తానని కవిత స్పష్టం చేశారు. తనతో పాటు తన భర్త ఫోన్లు కూడా ట్యాప్ చేశారనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం



కేసీఆర్ వివరించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ను కూడా సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో ఎవరైనా పిలిస్తే వెళ్లక తప్పదని ఆమె తెలిపారు. మునిసిపల్ ఎన్నికల అంశంపై కూడా కవిత స్పందించారు. బీఆర్ఎస్ తరఫున ఎవరు పోటీ చేసినా కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ఆమె ప్రస్తావించారు. చెడ్డవాళ్లకు ఓటు వేయాలని చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు. కులం కాదు, గుణం చూసి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పైసలు కాదు, పని చేసే అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా వారికి మద్దతివ్వాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై మంచి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో న్యాయంగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆమె ఆరోపించారు. హైదరాబాద్‌లో వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠాల దాడుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా చెల్లించారా, ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అనే అంశంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. దావోస్ పర్యటనలో సీఎం ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారని ప్రశ్నించారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని ఆరోపించారు. ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలిపారు.

# కోఠి కాల్పుల కేసులో పురోగతి

## నిందితులను గుర్తించిన పోలీసులు

## 5 ప్రత్యేక బృందాలతో వేట ముమ్మరం

## నిందితుల్లో ఒకరిని పాత నేరస్థుడిగా గుర్తింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): కోఠిలోని ఎస్‌బీఐ కార్యాలయం వద్ద జరిగిన కాల్పుల కేసును పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. అయితే, ఈ మేరకు నిందితులను పట్టుకునేందుకు మొత్తం 5 స్పెషల్ టీమ్స్‌ను డిప్లాయ్ చేశారు. అయితే, తాజాగా వారు నిందితులను కూడా గుర్తించారు. నిందితుల్లో ఒకరు పాత నేరస్థుడేనని ధృవీకరించారు. సెల్‌ఫోన్ టవర్ డంపింగ్ ద్వారా మొబైల్ నెంబర్ కూడా సంపాదించారు. వారిని పట్టుకునేందుకు ఇప్పటి వరకు నగర పరిధిలోని 800కు పైగా సీసీ కెమెరాను పరిశీలించనట్లుగా పోలీసులు వెల్లడించారు. కానీ, నిందితుల కోసం స్పెషల్ టీమ్స్ గాలింపు ఇంకా కొనసాగుతూనే ఉంది. కాగా, కోఠి సుల్తాన్ బజార్ పరిధిలోని ఎస్‌బీఐ కార్యాలయం వద్ద కొంతమంది దుండగులు పక్కా ప్లాన్ ప్రకారం కాల్పులకు తెగబడ్డారు. ఉదయం 7 గంటల ప్రాతంలో ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిషద్ అనే వ్యక్తిపై కాల్పులు జరిపి ఏకంగా రూ.6 లక్షల నగదుతో ఉడాయించారు. ఈ దాడిలో రిషద్ కాలికి బుల్లెట్ గాయం కావడంతో అతడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీపంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితులను పట్టుకునేందుకు సుల్తాన్ బజార్ పోలీసులు రంగంలోకి దిగారు.

# నిర్మలమ్మ బడ్జెట్.. రైతు ఆశలపై నీళ్లు



## తెలంగాణ వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం

## మంత్రి తుమ్మల ధ్వజం

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల తెలంగాణ రైతులకు, రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు రైతులపై అదనపు భారాన్ని మోపేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, అయితే కేంద్రం మాత్రం అందుకు సహకరించడం లేదని తుమ్మల పేర్కొన్నారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచాలని మేము పదేపదే విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. దీంతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించడం కష్టతరమవుతోందన ఆవేదన వ్యక్తం చేశారు.

### పసుపు, కొబ్బరి బోర్డులపై నిర్లక్ష్యం

రాష్ట్రానికి ఎంతో కీలకమైన జాతీయ పసుపు బోర్డుకు బడ్జెట్‌లో నామమాత్రపు నిధులు కూడా కేటాయించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బోర్డు ఏర్పాటు పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఆచరణలో రైతులకు మేలు చేసే నిధులు కరువయ్యాయని అన్నారు. అలాగే, తెలంగాణలో కొబ్బరి సాగు గణనీయంగా పెరుగుతున్నా, రాష్ట్రంలో కొబ్బరి బోర్డు ఏర్పాటుపై కేంద్రం ఎలాంటి ప్రకటనా చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన కేంద్రం, ఎరువులపై సబ్సిడీలు తగ్గించడం ద్వారా ధరలు పెరిగేలా చేస్తోందని మంత్రి విమర్శించారు. ఎరువుల ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు భారమై, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్రం ప్రసంగాల్లో రైతు సంక్షేమం గురించి చెబుతున్నా.. బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అది ఎక్కడా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. నిర్మలా బడ్జెట్ తెలంగాణ రైతుల ఆశలపై నీళ్లు చల్లిందని, కేంద్రం తన వైఖరిని మార్చుకుని రాష్ట్రానికి రావాల్సిన వాటాను, నిధులను వెంటనే కేటాయించాలని తుమ్మల డిమాండ్ చేశారు.

# ఐసీసీ ఆంక్షలకు భయపడం..

## భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నాం

## భవిష్యత్తులోనూ భారత్‌తో ఆడం

## పాక్ ట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇది ఈ ఒక్క మ్యాచ్‌తోనే ఆగిపోదని, భవిష్యత్తులో కూడా భారత్‌తో జరిగే మ్యాచ్‌లను పాకిస్థాన్ బహిష్కరిస్తుందని ఆ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ అన్నాడు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ఆదివారం తెరలేవనుంది. గ్రూప్-ఏలో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌ను బాయ్‌కట్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన రషీద్ లతీఫ్.. ఐసీసీ ఎన్ని ఆంక్షలు విధించినా పీసీబీ భయపడబోదని స్పష్టం చేశాడు. 'భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల నుంచి ఐసీసీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. రాబోయే మూడేళ్లలో ఉమ్మడి వేదికగా మ్యాచ్‌లు ఆడేందుకు ఇరు దేశాల క్రికెట్ బోర్డులు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అంతా సవ్యంగా సాగుతున్న క్రమంలో బంగ్లాదేశ్ జట్టు టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకుంది. దాంతో పరిస్థితులన్నీ పూర్తిగా మారిపోయాయి.భద్రతా కారణాలతో బంగ్లాదేశ్ భారత్ రావడానికి నిరాకరించినప్పుడు ఐసీసీ తేలికగా తీసుకుంది. కానీ ఇప్పుడు రాజకీయ వాతావరణం మారిపోయింది. గతంలోలా కాకుండా బంగ్లాదేశ్‌కు పాకిస్థాన్ అండగా నిలుస్తోంది. భవిష్యత్తులో కూడా భారత్‌తో మ్యాచ్‌లను పాకిస్థాన్ బహిష్కరించనుంది. ఐసీసీ ఆంక్షలు, మ్యాచ్ ఓటమి గురించి పీసీబీ ఆందోళన చెందడం లేదు. సాధారణంగా పీసీబీ ఇలాంటి నిర్ణయాలు తీసుకోదు.చాలా ఆలోచించిన తర్వాతే ఈ అడుగు వేశారు. ఫిబ్రవరి 15 జరిగే మ్యాచ్‌తోనే ఇది ఆగిపోదు. మహిళల వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ 2028లో కూడా భారత్‌తో మ్యాచ్‌లను పాక్ ఇలానే బహిష్కరించనుంది. అయితే వ్యాపారవేత్తలు ప్రభుత్వాలను శాసిస్తారు. బ్రాడ్‌కాస్టర్లు ఊరుకోరు కాబట్టి ఏదో ఒక పరిష్కారం వెతుకుతారు. దౌత్యపరంగా ఏదో పరిష్కారం చూపించే ప్రయత్నం జరగవచ్చు.'అని ఆయన రషీద్ లతీఫ్ చెప్పుకొచ్చాడు.

# మ్యాచ్ బాయ్‌కాట్ చేస్తే పాక్‌కు చుక్కలే

తమ జట్టు 2026 టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొంటుందని, అయితే ఫిబ్రవరి 15న శ్రీలంకలో భారత్‌తో జరిగే మ్యాచ్ కోసం మైదానంలోకి దిగదని పాకిస్తాన్ ప్రభుత్వం గత ఫిబ్రవరి 01న అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటన తర్వాత క్రికెట్ ప్రపంచంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవానికి పాకిస్తాన్ తెలివి తక్కువగా ఇంత పెద్ద ప్రకటన చేసింది, కానీ దీనివల్ల కలిగే నష్టాన్ని వారు ఊహించలేదు అని మాజీ క్రికెటర్లు అంటున్నారు. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించడం వల్ల పాకిస్తాన్‌కు 5 పెద్ద నష్టాలు ఉన్నాయి. దైనిక్ జాగరణ్ ప్రకారం, పాకిస్తాన్ ఈ నిర్ణయం ప్రకటించడం అంటే భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించినందుకు ప్రపంచ కప్ నుండి ఆ జట్టుపై నిషేధం పడవచ్చు. టోర్నమెంట్ నుండి బంగ్లాదేశ్ ఇప్పటికే తన పిచ్చి నిర్ణయం కారణంగా నిష్క్రమించింది. ఇప్పుడు పాకిస్తాన్ ప్రపంచ కప్ నుండి నిషేధం ఎదుర్కొనే ప్రమాదంలో పడింది. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించినందుకు పాకిస్తాన్ ఆదాయంపై కూడా ఐసిసి నిషేధం విధించవచ్చు. నివేదికల ప్రకారం, ఐసిసి ద్వారా పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు సంవత్సరానికి 34.51 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు 316 కోట్ల రూపాయలు) ఆదాయం వస్తుంది. ఈ ఆదాయం నిలిచిపోతే పాకిస్తాన్ పూర్తిగా దివాలా తీసినట్లే. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే, పాకిస్తాన్ జట్టు జియోస్టార్‌కు నష్టపరిహారం చెల్లించాల్సి రావచ్చు. ప్రపంచ కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ద్వారా అత్యధికంగా సంపాదన వస్తుంది. ఈ మ్యాచ్‌లో 10 సెకన్ల ప్రకటన స్లాట్ సైతం చాలా ఖరీదైనది. మ్యాచ్ జరగకపోతే వారికి చాలా నష్టం వాటిల్లుతుంది. పాకిస్తాన్ మీద ద్వైపాక్షిక సిరీస్‌లపై కూడా పూర్తి నిషేధం విధించవచ్చు. ఈ నిషేధంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మరింత దివాళా తీస్తుంది. ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించడం వల్ల పాకిస్తాన్ పాకిస్తాన్ సూపర్ లీగ్ లో సైతం నష్టపోవచ్చు. వాస్తవానికి, టోర్నమెంట్ కోసం విదేశీ ఆటగాళ్ల ఎన్‌ఓసి అంటే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌పై నిషేధం విధించవచ్చు. భారత్ తో మ్యాచ్ లు ఆడకూడదనే నిర్ణయం గురించి పిసిబి ఇంకా ఐసిసికి తెలియజేయలేదని పలు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ బహిష్కరణను పిసిబి అధికారికంగా ఐసిసికి తెలియజేసిన తర్వాతే చర్యలు చేపడుతుంది.. 2026 టి 20 ప్రపంచ కప్ నుండి పాకిస్తాన్ ను మినహాయించవచ్చు అని ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్ టి 20 లీగ్ (పిఎస్ఎల్) లో విదేశీ ఆటగాళ్లకు ఎన్‌ఓసిలు ఇవ్వడానికి కూడా ఐసిసి నిరాకరించవచ్చు. బంగ్లాదేశ్ ను వెనకుండి ప్రోత్సహించిన కారణంగా, వారికి ఓ న్యాయం, తమకు ఓ న్యాయం ఉండదని చెప్పడానికి.. బంగ్లా దారిలో పయనించి పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఐసిసి షెడ్యూల్ ప్రకటించిన తర్వాత తమ మ్యాచ్ లను భారత్ వెలుపల తరలించడానికి నిరాకరించిన తరువాత టి 20 ప్రపంచ కప్ లో పాల్గొనకూడదని బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీని తరువాత, పాకిస్తాన్ ఆటగాళ్ళు, పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ఐసిసిని విమర్శించారు. టోర్నమెంట్ ను బహిష్కరిస్తాం అన్నారు. అయితే, సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో భారత్‌తో మ్యాచ్ ఉంటే ఏం చేయనున్నారో పాకిస్తాన్ ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు. అప్పుడు వారు ఆడతారా లేదా? ప్రస్తుతం పాక్ ప్రభుత్వం ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తామని మాత్రమే ప్రకటించి అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది.

# ఇండియా-ఎ జట్టును ప్రకటించిన బీసీసీఐ



టీ20 వరల్డ్ కప్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా సన్నాహకాల్లో భాగంగా రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని కోసం బీసీసీఐ సోమవారం (ఫిబ్రవరి 2) ఇండియా-ఎ జట్టును ప్రకటించింది. యువ సంచలనం తిలక్ వర్మ రీ-ఎంట్రీ ఇవ్వడం, ఐపీఎల్ స్పీడ్ స్టార్ మయూంక్ యాదవ్ జట్టులోకి రావడం ఈ స్క్వాడ్‌లో హైలైట్‌గా నిలిచింది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమిండియా తన సన్నాహకాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా అమెరికా, నమీబియాతో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌ల కోసం సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ, యువ రక్తాన్ని పరీక్షించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఢిల్లీకి చెందిన యువ బ్యాటర్ ఆయుష్ బదోనికి జట్టు పగ్గాలను అప్పగించింది. దేశవాళీ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్న బదోనికి ఇది ఒక పెద్ద అవకాశం. తెలుగు క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ ఏంటంటే.. గాయం కారణంగా కొన్నాళ్లు దూరమైన తిలక్ వర్మ జట్టులోకి తిరిగొచ్చాడు. సర్జరీ తర్వాత కోలుకున్న తిలక్, ఫిట్‌నెస్ టెస్ట్ పాసై జట్టులో చేరాడు. అయితే ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. తిలక్ వర్మ ఇండియా-ఎ తరపున కేవలం ఒకే ఒక్క వార్మప్ మ్యాచ్ ఆడతాడు. ఆ మ్యాచ్‌లో తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న తర్వాత నేరుగా టీమిండియా(సీనియర్ జట్టు)లో చేరి వరల్డ్ కప్ ఆడతాడు. ఇది తిలక్ కెరీర్‌కు అత్యంత కీలకమైన సమయం. ఐపీఎల్‌లో 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు విసిరి అందరినీ ఆశ్చర్యపరిచిన మయూంక్ యాదవ్ కూడా ఈ జట్టులో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఆడిన తర్వాత గాయపడిన మయూంక్, సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్నాడు. అతని వేగం టీమిండియాకు రాబోయే రోజుల్లో పెద్ద ఆస్తి కానుంది. మయూంక్ తో పాటు ఖలీల్ అహ్మద్, రవి బిష్ణోయ్ వంటి సీనియర్ బౌలర్లు కూడా ఈ జట్టులో ఉండటం విశేషం. ఇక రెండో మ్యాచ్ ఫిబ్రవరి 6 (శుక్రవారం) నమీబియాతో జరుగుతుంది. ఈ మ్యాచుల ద్వారా యువ ఆటగాళ్ల ఫామ్‌ను పరిశీలించి, అవసరమైతే మెయిన్ వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి ఎవరినైనా తీసుకునే అవకాశం ఉంది. రియాన్ పరాగ్, నమన్ ధీర్, ఆశుతోష్ శర్మ వంటి హిట్టర్లు ఈ జట్టులో ఉండటంతో మ్యాచ్‌లు రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.

### ఇండియా-ఎ స్క్వాడ్ (వార్మప్ మ్యాచుల కోసం):

ఆయుష్ బదోని (కెప్టెన్), నమన్ ధీర్, ఆశుతోష్ శర్మ, ప్రియాంశ్ ఆర్య, ఎన్.జగదీశన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, రియాన్ పరాగ్, మానవ్ సుతార్, అశోక్ శర్మ, ఉర్విల్ పటేల్ (వికెట్ కీపర్), గుర్జాప్నీత్ సింగ్, విప్రజ్ నిగమ్, రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, మయూంక్ యాదవ్.

# నా మాటలు వక్రీకరించారు: మేరీకోమ్



భారత ప్రముఖ బాక్సర్ మేరీకోమ్? మరోసారి తన వైవాహిక బంధం గురించి మాట్లాడింది. ఇటీవల మాజీ భర్త కరుంగ్ ఆంఖోలర్‌పై ఆరోపణలు చేసే క్రమంలో ఆమె మాట్లాడిన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారని చెప్పింది. ఆ వ్యాఖ్యలు పూర్తిగా తన తన మాజీ భర్తను ఉద్దేశించి మాత్రమే చేశానని, ఇంకెవరినీ బాధపెట్టాలని చేసింది కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో షేర్ చేసింది. 'చాలా ఏళ్ల పాటు మా వైవాహిక బంధం సజావుగానే సాగింది. అయితే నా భర్త తనను ఆర్థికంగా మోసగించడం వల్ల మా రిలేషన్ దెబ్బతింది. ఆ తర్వాతే మా ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. గతేడాది మాకు విడాకులు మంజూరైన తర్వాత నాపై సోషల్ మీడియాలో వ్యతిరేకంగా దాడి జరిగింది. అయినా నేను సంయమనం పాటించాను' 'రీసెంట్?గా ఒక టాక్‌షోలో నేను మాట్లాడిన మాటల వల్ల ఎవరైనా ఇబ్బందిపడి ఉంటే క్షమించండి. ముఖ్యంగా పురుష సమాజం. ఆ మాటలన్నీ, నా వ్యక్తిగత జీవితంలో నేను అనుభవించిన బాధ నుంచి వచ్చినవే. అయితే నా మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారు. కానీ నేను ఏ ఆటకు కూడా వ్యతిరేకం కాదు. నేను క్రీడాకారులందర్నీ గౌరవిస్తా' అని మేరీకోమ్ క్లారిటీ ఇచ్చింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మేరీకోమ్ తన మాజీ భర్తపై ఆరోపణలు చేసింది. అతడు 'గల్లీ ఫుట్‌బాల్' ఆటగాడంటూ విమర్శించింది. 'అనేక మందిలాగే అతడు కూడా ఓ సాధారణ గల్లీ ఫుట్?బాల్ ప్లేయర్. అంతమాత్రాన అతను బైచుంగ్ భూటియా, సునీల్ ఛెత్రి అవ్వలేడు. కెరీర్?లో అసలు సక్సెస్ అవ్వలేడు' అని మేరీకోమ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసింది. అయితే ఇందులో 'గల్లీ ఫుట్?బాల్' అనే వ్యాఖ్యల వల్ల కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఇది కాంట్రవర్సీ అయ్యింది. ఈ వ్యాఖ్యలపై మేరీకోమ్ తాజాగా క్లారిటీ ఇస్తూ, క్షమాపణలు కోరింది. అయితే ఆమె మాజీ భర్త కరుంగ్ ఆంఖోలర్ ఓ ఫుట్‌బాల్ ఆటగాడు. అయితే మేరీకోమ్ కోసం తన కెరీర్‌ను సైతం వదులుకున్నానని కరుంగ్ గతంలో ఓ సందర్భంలో చెప్పారు. దీనిపైనే మేరీకోమ్ విరుచుకుపడింది. అలా మాట్లాడింది. అయితే తామిద్దరు దిల్లీలో కలుసుకున్నప్పటికే కరుంగ్ తన కెరీర్‌ను వదిలేశారని మేరీకోమ్ పేర్కొంది. 2005లో మేరీకోమ్- కరుంగ్ ఆంఖోలర్ వివాహం జరిగింది. మణిపుర్?కు చెందిన మేరీకోమ్ ప్రపంచ బాక్సింగ్?లో అనేక ఘనతలు సాధించింది. అంతర్జాతీయ వేదికల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించిన మేరీకోమ్ ఎన్నో మరపురాని విజయాలు సాధించింది. 2012లో ఒలింపిక్స్ కాంస్య పతక విజేతగా నిలిచింది. మహిళా బాక్సర్లలో ఇంకెవరికీ సాధ్యం కాని రీతిలో ఏకంగా ఆరుసార్లు వరల్డ్? ఛాంపియన్‌గా నిలిచింది. 2016 నుంచి 2022 మధ్య రాజ్యసభకు కూడా మేరీకోమ్ ప్రాతినిధ్యం వహించింది. అయితే 41ఏళ్ల మేరీకోమ్ ప్రస్తుతం బిగ్ ఈవెంట్?లలో ఆడకున్నా, రిటైర్మెంట్ తీసుకున్నట్లు మాత్రం ఎక్కడా ప్రకటించలేదు. దేశం తరఫున ఇంకా పతకాలు సాధించాలనే ఆకలి ఉన్నట్లు గతంలో ఓ సందర్భంలో పేర్కొంది.

# అభిషేక్ శర్మ అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా నిలుస్తారు

## ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ జోస్యం





2026 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా నిలుస్తారని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పారు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలవడమే కాకుండా, 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కూడా గెలుచుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఈవెంట్లలో పెద్దగా అనుభవం లేకపోవడం అభిషేక్‌కు ఒక రకంగా కలిసొస్తుందని పాంటింగ్ విశ్లేషించారు. 25 ఏళ్ల అభిషేక్ శర్మ ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ ద్వారా తన టీ20 ప్రపంచకప్ అరంగేట్రం చేయబోతున్నాడు. "అతడొక స్టార్," అని ఐసీసీ రివ్యూ తాజా ఎడిషన్‌లో పాంటింగ్ పేర్కొన్నారు. "నిజం చెప్పాలంటే, అనుభవం లేకపోవడం అనేది అతనికి సానుకూల అంశం. అతను అత్యధిక పరుగులు చేయడమే కాకుండా, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అయ్యే అవకాశం కూడా ఉంది" అంటూ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. "అతను అంతటి ప్రతిభావంతుడని నేను నమ్ముతున్నాను. ఒకవేళ అతను రాణిస్తే భారత్‌ను ఓడించడం ఎవరికైనా కష్టమవుతుంది. అతను విఫలమైతే, భారత్ కూడా మిగతా జట్లలాగే ఒత్తిడికి లోనవుతుంది. అందుకే ఈ ప్రపంచకప్‌లో భారత్ తరపున అతను చాలా కీలకమైన ఆటగాడని నేను అనుకుంటున్నాను" అంటూ పొగడ్తల వర్షం కురిపించాడు. ఐపీఎల్ ప్రారంభ రోజుల్లో అభిషేక్ శర్మతో కలిసి పనిచేసిన అనుభవంతో, గ్లోబల్ స్టేజ్‌పై అతను ఒత్తిడికి గురికాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశారు. "నేనే అతని మొదటి ఐపీఎల్ కోచ్‌ని," అని ఢిల్లీ క్యాపిటల్స్‌లో తన అనుభవాన్ని పాంటింగ్ గుర్తు చేసుకున్నారు. "నా హయాంలోనే అతను 17 ఏళ్ల వయసులో ఢిల్లీ తరపున అరంగేట్రం చేశాడు. మొదటి బంతినే బౌలర్ తల పైనుంచి క్లాసికల్ షాట్‌తో ఫోర్ లేదా సిక్స్ కొట్టి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. అప్పుడే అతనిలో ఏదో తెలియని అద్భుతమైన ప్రతిభ ఉందని నాకు అర్థమైంది" అంటూ చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నుంచి ట్రేడ్ చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని కూడా పాంటింగ్ వెల్లడించారు. "అతన్ని వదులుకోవద్దని నేను మేనేజ్‌మెంట్‌ను బతిమిలాడాను. ఒక అద్భుతమైన సూపర్‌స్టార్ తయారవుతున్నాడని చెప్పాను. ఇప్పుడు అది నిజమైంది" అంటూ తెలిపాడు. 2018 అండర్-19 ప్రపంచకప్ విజేత జట్టులో సభ్యుడైన అభిషేక్, ఇప్పుడు తన మొదటి సీనియర్ టీ20 ప్రపంచకప్ ఆడబోతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 152 పరుగులతో దుమ్మురేపాడు. మూడో మ్యాచ్‌లో కేవలం 14 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. ఇది టీ20ల్లో భారత్ తరపున రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ. 2007లో ఇంగ్లాండ్‌పై 12 బంతుల్లోనే అర్థ సెంచరీ చేసిన యువరాజ్ సింగ్ మాత్రమే అభిషేక్ కంటే ముందున్నాడు. వరుసగా రెండుసార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించాలనే భారత ప్రయత్నంలో అభిషేక్ కీలక పాత్ర పోషించనున్నాడు. గ్రూప్-ఏ లో ఉన్న భారత్, ఫిబ్రవరి 7న అమెరికాతో తన తొలి మ్యాచ్ ఆడనుంది.





# పౌరాణిక పాత్రల్లో ఒదిగిపోవాలి

## పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయాల్సిందే

## రామాయణ మూవీపై అరుణ్ గోవిల్

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' సినిమాలోని పాత్రల గురించి నటుడు అరుణ్ గోవిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి చిత్రాల్లో నటీనటుల లుక్స్‌పై ప్రేక్షకులు ఎక్కువగా ఫోకస్ చేస్తారని తెలిపారు. వారిని జీవితమంతా అదే పాత్రలో గుర్తుంచుకుంటారని అన్నారు. రామానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణ్'లో అరుణ్ రాముడిగా కనిపించారు. అప్పటినుంచి రాముడి పాత్ర అనగానే ఆయనే గుర్తుండిపోయేలా అందులో కనిపించి ఆకట్టుకున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లో అరుణ్ గోవిల్ దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. దీని గురించి మాట్లాడుతూ.. 'ఏదైనా సినిమా వస్తుందంటే దానిని పోల్చడానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. మనం దేవుడి పాత్ర పోషించేటప్పుడు చూడగానే అలానే కనిపించాలని. లుక్స్ చాలా ముఖ్యం. ఆడియన్స్ తెరపై మనల్ని చూడరు.. మన పాత్రలో ఉన్న దేవుడిని చూస్తారు. బహుశా దేవుడు నిజంగా ఇలానే ఉండటాడేమో అనుకోవాలి. అంతలా మనం ప్రభావితం చేయాలని చెప్పారు. ఇక ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి చిత్రం దేనికదే ప్రత్యేకమన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా రానున్న ఈ సినిమాలో సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4,000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నట్లు నిర్మాత తెలిపారు. ఇందులో రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

# జైలర్-2లో షారూఖ్ ఖాన్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# మూవీగా వస్తోన్న మిర్జాపూర్ వెబ్ సీరిస్



యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మీర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మీర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థ్రియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మీర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మిర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.



# అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

## మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.



# చీరకట్టులో ఫంకీ బ్యూటీ సోయగాలు!

ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అదృష్టవశాత్తు ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో పాపులారిటీ లభించింది అంటే ఇక మళ్ళీ వారు వెను తిరిగి చూడాల్సిన అవసరం ఉండదు. అటు వరుసగా అవకాశాలు లభిస్తూనే ఉంటాయి.. ముఖ్యంగా తమ నటనతో, అందంతో ప్రేక్షకులను మెప్పించగలిగితే.. ఆ సెలబ్రిటీలు ఇండస్ట్రీలో పది కాలాలపాటు చల్లగా ఉంటారు అనడంలో సందేహం లేదు. అలా ఇప్పటికే ఎంతోమంది తమ అద్భుతమైన నటనతో ఆకట్టుకుంటున్నారు. ఇకపోతే నటనతో అందంతో అలరించడమే కాదు ఇటు సోషల్ మీడియాలో కూడా తమ గ్లామర్ తో ప్రేక్షకులను మెప్పించాల్సి ఉంటుంది. అలా సోషల్ మీడియాలో రోజుకొక ట్రెండీ అవుట్ ఫిట్ తో ప్రేక్షకులను అలరిస్తూ మరింత ఆకట్టుకుంటున్న భామలలో కయాదు లోహర్ కూడా ఒకరు. మోడల్ గా కెరియర్ ను ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ.. 2021లో వచ్చిన కన్నడ చిత్రం మొగిల్ పేట చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలా కన్నడ చిత్రం ద్వారా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె ఆ తర్వాత మలయాళంలో ఘనవిజయం అందుకున్న పాథోన్ పథం నూట్టండు చిత్రం తెలుగులో పులి: ది 19త్ సెంచరీ పేరుతో 2023 ఫిబ్రవరి 24న విడుదల చేసి, ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అలాంటి ఈ ముద్దుగుమ్మ అల్లూరి వంటి చిత్రంలో తెలుగులో నేరుగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కానీ పెద్దగా పాపులారిటీ లభించలేదు. ఆ తర్వాత మరాఠీ, మలయాళం చిత్రాలలో నటించినా రాని గుర్తింపు తమిళంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా పాపులారిటీ లభించింది. ఈ ఒక్క సినిమాతో అటు తమిళ్లోనే కాదు ఇటు తెలుగులో కూడా మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ తెలుగులో విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. జాతి రత్నాలు సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న అనుదీప్ కేవీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాని సితార ఎంటర్టైన్మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ సాయి సౌజన్య నిర్మిస్తున్నారు 2026 ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాంబోతోంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463